RNI Regd No. 06225/99

## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 300.00 |
| 2. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 3. | నవయుగ సాహిత్యము (ప్రజ్ఞావతార కథామృతము) | 180.00 |
| 4. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 5. | యూనివర్సల్ మైండ్ | 130.00 |
| 6. | అమృతత్వ విద్య | 120.00 |
| 7. | ఆణిముత్యాలు (భగవద్గీత ముఖ్యాంశాలు) | 130.00 |
| 8. | సూర్యకిరణ విజ్ఞానము | 110.00 |
| 9. | రహస్య జ్యోతిర్విద్య | 60.00 |
| 10. | ఆత్మకథ | 60.00 |
| 11. | విశిష్ట యోగసాధనలు | 60.00 |
| 12. | అకల్ట్ అనాటమీ, వేదిక్ వాస్తు, ఆస్ట్రాలజీ, హోమియోపతి | 60.00 |
| 13. | గహనా కర్మణో గతిః | 50.00 |
| 14. | ప్రాక్టికల్ థియాసఫీ | 50.00 |
| 15. | ఆధ్యాత్మిక విద్య లక్ష్యము | 30.00 |
| 16. | త్రిముఖీ గాయత్రీమాత ధ్యానవిధానము | 25.00 |
| 17. | శ్రీసూక్తము | 20.00 |
| 18. | 10 ఆసనాలు - సూర్య నమస్కారాలు | 10.00 |

**ప్రతులకు :**


| | | |
|---|---|---|
| ✧ పి. సీతారాముడు | భీమవరం | 90106 47325 |
| ✧ శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె | 90309 80315 |
| ✧ శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం | 98858 74477 |
| ✧ శ్రీమతి ఎమ్.వి. సుబ్బులు | హైదరాబాద్ | 94909 94835 |

భూమి స్వర్గముగా మారటానికి
మానవజాతి సాధించవలసిన
5 లక్ష్యాలు

ఒకే శక్తి - సూర్యకిరణాల శక్తి
ఒకే ధర్మము - దేహములే దేవాలయాలు
ఒకే విశ్వము - ఎల్లలు లేని యుద్ధాలు లేని ప్రపంచము
ఒకే భాష - ప్రేమ, మౌనము
ఒకే కరెన్సీ - ఒకే వినిమయ సాధనము

# స్వర్ణయుగము

నూతన యుగపు మాసపత్రిక



✡ జీవితంలో ఏదైనా ఒక లక్ష్యాన్ని సాధించిన వ్యక్తి "లక్షాధికారి".

-- ఇతడు సాధకుడు

❀ 100 మంది లక్షాధికారులకు సహకరించిన వ్యక్తి "కోటీశ్వరుడు"

-- ఇతడు 100 దళముల షట్చక్రాలు వికశించిన ముక్త పురుషుడు.

✺ 1000 మంది కోటీశ్వరులకు మార్గదర్శనం చేసే వ్యక్తి "యోగి"

-- ఇతడు సహస్రార కమలం వికశించిన సద్గురువు.

జీవితాన్ని సమర్పణామయంగా జీవిస్తూ
యోగులుగా మారండి!

రూ. 20.00 మే 2013 89

30.4.13 నాటికి స్వర్ణయుగము మాసపత్రిక సభ్యుల సంఖ్య : 144

## విషయ సూచిక


- ప్రారబ్ధకర్మని దాటడానికి ఉపయోగపడే విద్య "భగవద్గీత" 6
- కర్మలను తుడిచిపెట్టగలిగే శక్తి ఒకటి ఉంది - అదే జ్ఞానం 8
- దైనందిన జీవితాన్ని సాధనగా మార్చుకోవడానికి సత్యసాయి ప్రబోధించిన బంగారు సూత్రాలు 10
- ధనాన్ని బుర్రలో కాదు జేబులో ఉంచుకోండి 14
- పిల్లల బాల్యాన్ని నాశనం చేయకండి 17
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రమాద ఘంటిక "సైప్రస్ సంక్షోభం" 21



సంపుటి - 8 సంచిక - 5

స్వర్ణయుగము మాసపత్రిక

సంవత్సర చందా : రూ. 240.00

ఆంధ్రా బ్యాంక్ ఆన్‌లైన్ ఎకౌంట్ నెం.
00461 00110 20050
IFSC Code : ANDB 0000046



చందా పంపించవలసిన చిరునామా :

పి. సీతారాముడు,
8-2-6/9-1, ప్రశాంతి వీధి,
నర్సయ్య అగ్రహారం,
భీమవరం - 534 201, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. : 90106 47325
78421 33860


Printed and Published by P. Sita Ramudu and Printed at Akhanda Gurusatta Printers, Bhimavarm and Published at 8-2-6/9-1, N. Agraharam, Bhimavaram, W.G. Dt., A.P.

Editor : P. Sita Ramudu



ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం

ఈ దిగువ పరిజనుల భాగస్వామ్యముతో ఈ సంచిక వెలువడినది

| | |
|---|---|
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీ జి. మురళీ నాగ శ్రీనివాస్ | ముంబాయి |
| శ్రీ బి.ఎల్.ఎన్. మూర్తి | యర్రబాలెం |
| శ్రీ జి. చెన్నకేశవరావు | ఉండవల్లి సెంటరు |

# Where are you mom?

Dr. Mala David
Professor, Coimbatore.

- When I'm sick,
  you are atending your patients.
- When I'm tired,
  you are promoting an energy drink.
- When I'm hungry,
  you are catering in a 5 star hotel.
- When I need you for my algebra,
  you are teaching your students.
- When I long for a sand castle on the beach,
  you are discussing a multistorey.
- When I'm down and depressed,
  you are counselling your clientele.

Where are you mom?

(28.4.13 హిందూ దినపత్రిక నుండి)

ఓం సాయి వేంకటేశ శ్రీరామ్ ఓం

పరిజనులకు నమస్కారము!

గత ఆరు నెలల కాలంలో మాస్టరుగారి అభిమానుల భాగస్వామ్యముతో ఈ దిగువ పుస్తకాలు పునర్ముద్రించబడినవి.

1. శ్రీసూక్తము
2. విశిష్ట యోగసాధనలు
3. త్రిముఖీ గాయత్రీమాత ధ్యానవిధానము
4. నిత్యజీవితంలో ప్రాకృతిక నియమాలు
5. యమ నియమాలు
6. సమాజాన్ని నడిపించే బాధ్యత అనుభవజ్ఞులదే
7. 10 ఆసనాలు - సూర్య నమస్కారాలు
8. గహనా కర్మణో గతిః
9. ప్రాక్టికల్ థియాసఫీ
10. రహస్య జ్యోతిర్విద్య
11. సూర్యకిరణ విజ్ఞానము

ప్రస్తుతము ఒకొక్క పుస్తకము 160 కాపీలు చొప్పున ప్రింట్ చేయిస్తూ వుండటం వలన పుస్తకాల వెల కొంచెం ఎక్కువగా నిర్ణయించవలసి వస్తోన్నది. కావున పరిజనులు ఈ విషయాన్ని గమనించవలసినదిగా కోరుచున్నాను.

గత 15 సంవత్సరాల కాలంలో విశ్వకర్మా పబ్లికేషన్స్ ద్వారా ప్రచురించ బడిన అన్ని పుస్తకాలను రానున్న సంవత్సర కాలంలో అంటే రాబోయే చైత్ర పౌర్ణమి నాటికి పునర్ముద్రించడానికి ప్రయత్నిస్తున్నాను.



పునర్ముద్రించవలసిన పుస్తకాలలో కొన్ని ముఖ్యమైన వాటి వివరాలు.

-- వేదమయ జీవనం
-- ఆహార విజ్ఞానము
-- సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు
-- సావిత్రి ఉపన్యాసాలు
-- భగవద్గీత ఉపన్యాసాలు
-- పతంజలి యోగసూత్రాలు
-- నవయుగాన్ని నిర్మించే సావిత్రీ సాధన
-- మాస్టర్ ఆర్.కె. లెటర్స్

పైన పేర్కొన పుస్తకాలను అధ్యయనం చేసిన ప్రతీవారికి ఒక యూని వర్సిటీ స్థాయి అవగాహన ఆధ్యాత్మిక విద్యలో కలుగుతుంది.

ప్రతీ సంవత్సరము కాలేజీలలో అవే పాఠాలు బోధిస్తూవుంటారు. కానీ విద్యార్థులు మారుతూవుంటారు. ఈ విధంగానే ఈనాటి భౌతికమైన విద్యలు మానవజాతికి అందజేయబడుతూవున్నాయి.

ఆధ్యాత్మిక జగత్తులో కూడా అదే ప్రయత్నం జరగాలి.

మనమందరము కలిసి ప్రతీ యేటా కనీసము 160 మంది క్రొత్తవారికి ఈ పుస్తకాలను అందజేయగలిగితే, మనము ఒక ఆధ్యాత్మిక యూనివర్సిటీని నిర్వహించిన వారిగా కృతార్థులము కాగలుగుతాము.

కావున మాస్టరుగారి అనుగ్రహంతో జరుగుతోన్న ఈ ప్రయత్నానికి మీ వంతు సహాయ సహకారాలను అందజేయవలసినదిగా కోరుచున్నాను.

గురు సీతారామ్

# ప్రారబ్ధకర్మని దాటడానికి ఉపయోగపడే విద్య "భగవద్గీత"

13.10.98 న సుకృతా నిలయం, గుంటూరులో
భగవద్గీత మీద డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసం నుండి

***చాలా మంది ఏమంటారు,***

"మేము ప్రారబ్ధాన్ని నమ్మం, పురాకృతమైనటువంటి కర్మని నమ్మం. ఈ క్షణంలో మేం ఏం నిర్ణయించుకుంటే అది చేయగలం మాస్టారు!"

ప్రారబ్ధానికి మీరు ఎలా లొంగిపోతారో తెలియటానికి గురుదేవులు ఒక చిన్న ఉదాహరణ ఇచ్చేవారు. ప్రారబ్ధాన్ని నమ్మను అనే వ్యక్తిని గురుదేవులు "సరే, ఒక కాలు ఎత్తు నాయనా!" అనేవారు. అతను ఎడం కాలు ఎత్తాడను కుందాం. "ఇప్పుడు కుడి కాలు ఎత్తు నాయనా!" అనేవారు.

ఏమవుతాడు? కచ్చితంగా పడతాడు.

✧ అంటే కాలు ఎత్తటం అనే ఒక చిన్న దాంట్లోనే నువ్వు ఇది వరకు చేసిన కర్మకి బద్ధుడవైపోయావు. అంతేగా!

కుడి కాలు ఎత్తాలి అనుకుంటే ఆ కర్మని మళ్ళా నువ్వు ఏం చేసుకోవాలి? ఇది వరకు ఎత్తిన కాలుని క్రింద దింపుకుని కుడి కాలుని పైకి ఎత్తాలి.

❃ ఈ విధమైన ప్రారబ్ధకర్మని దాటటానికి ఉపయోగపడే విద్య గీత.

గీతాభ్యాసం చేసినవాడు ఎడంకాలుతో పాటు కుడి కాలూ ఎత్తేసి, రెండు కాళ్ళూ ఎత్తేసినా వాడు పడడు.



✹ నేను ఉత్తినే ఉదాహరణకి చెప్పటం లేదు.
గీతాభ్యాసం చేసిన వాడు గ్యారంటీగా చేయగలడు.

ఇది వరకు మీరు ఏ పని చేసినా పరవాలేదు.

అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్
సాధురేవ స మన్తవ్యః సమ్యగ్వ్యవసితో హి సః (9-30)

మిక్కిలి దురాచారముగలవాడైనప్పటికిని అనన్యభక్తి గలవాడై ఇతరమగు దేనియందును భక్తినుంచక నన్ను భజించునేని, అతడు సత్పురుషుడనియే తలంప బడదగినవాడు. ఏలయనగా అతడు స్థిరమైన (ఉత్తమ) మనోనిశ్చయముగలవాడు.

అపి చేత్సుదురాచారో - దురాచారి అంటే వెధవ పనులు చేసేవాడు.
దాని ముందు ఒక విశేషణం పెట్టాడు జగద్గురువు, సుదురాచారో.
అంటే ఏమిటి, వెధవ పనులు చేసేటటువంటి వాళ్ళల్లో చాలా గొప్ప స్థితిలో నువ్వు ఉన్నప్పటికీ కూడా బాధపడకు.

భజతే మామనన్యభాక్ - ఈ గీతాభ్యాసాన్ని నేను అనన్యంగా చేయాలి అనే సిన్సియర్ భావన! చేతొచ్చిందా, చేతకాలేదా, దాని గురించి వర్రీ కాకండి.

చేతకాకపోయినా పరవాలేదు. ఈ గీతాభ్యాసం చేయటానికి మనస్ఫూర్తిగా నేను కోరుకుంటున్నాను అనే భావన ఉంటే,

సాధురేవ స మన్తవ్యః - వాడిని మీరు సాధువే అని లెక్కపెట్టేసుకోండి. ఎందుచేత,

సమ్యగ్వ్యవసితో హి సః - కచ్చితంగా కరెక్ట్ ప్లేస్‌లో వాడు అడుగుపెట్టాడు.

ఇంక అక్కడ్నుంచి ఎవడు లాగుతాడు?
మనం ఏం చెయ్యం, అందరి బరువూ లాగేది ఆ జగద్గురువే.
అందుచేత ఆ యాంగిల్లో భగవద్గీతను అర్థం చేసుకోండి.

❃✣❃

# కర్మలను తుడిచిపెట్టగలిగే శక్తి ఒకటి ఉంది - అదే జ్ఞానం

ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీ రవి శంకర్ గురూజీ బోధనలతో
1.4.13 న "సాక్షి" దినపత్రికలో వెలువడిన వ్యాసం నుండి

కర్మ అనే పదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తాం. కాని తరచు అపార్థం చేసుకుంటాం. కర్మ అంటే పని.

ఆ క్రియ నిద్రాణమైనదో, ప్రవృత్తిపరమైనదో లేక జరగబోయేదో కావచ్చు. ఆ విధంగా మూడు రకాలైన కర్మలు ఉన్నాయి.

"ప్రారబ్ధ, సంచిత, ఆగామి".

① కర్మఫలాన్ని ఇప్పుడే అనుభవించడాన్ని "ప్రారబ్ధకర్మ" అంటారు.
దాన్ని ఎవరూ తొలగించలేరు, మార్చలేరు.
కారణం అది ఇప్పటికే జరగటం ఆరంభించింది కనుక.

② ప్రోగు చేసుకున్న కర్మలను "సంచిత కర్మ" అంటారు.
ఇది నిద్రాణమై ఒక ప్రవృత్తిగా రూపుదాల్చుతుంది.
మన మనసు మీద పడిన ముద్రలే నిద్రాణమైన కర్మ.

-- సంచిత కర్మను ఆధ్యాత్మిక సాధన ద్వారా మార్చవచ్చు.
నాశనం కూడా చేయవచ్చు.

③ ఇంకా రాని కర్మను ఆగామి కర్మ అంటాం.
ఆగామి కర్మ ఇప్పటికే ఆరంభం కానిది, భవిష్యత్తులో రాబోయేది.





కొన్ని వాసనలు పటిష్టమై మనసు మీద ముద్రింపబడి, అవి భవిష్యత్ కర్మలుగా రూపు దిద్దుకుంటాయి.

✣ పశువులకు ప్రారబ్ధకర్మ మాత్రమే ఉంది.
ప్రకృతి వాటిని నడిపిస్తుంది.
అందువలన వాటికి కర్మలు ప్రోగుకావు.

మానవజన్మకు ఇది అసాధ్యం. కారణం మన మనసు వాసనలను ప్రోగుచేసుకుంటుంది.

కర్మ అనేది రాతి మీద వ్రాత కాదు. అది ద్రవం. కాలంతో లంకె పడినది.

అందుచేత ప్రతి కర్మకు కొంతమేర ప్రతిక్రియ ఉంటుంది. కాల పరిమితి కూడా ఉంటుంది. అది అనంతంగా సాగిపోదు.

మంచికాని, చెడు కాని ప్రతికర్మకు పరిమితమైన ప్రభావం ఉంది. ప్రతి అలవాటు ఒక కర్మ అని అర్థం చేసుకోవాలి.

✣ కర్మలను తుడిచిపెట్టగలిగింది ఒకటి ఉంది - అదే జ్ఞానం.
దానికే ఎరుక, గ్రహింపు అని కూడా పేరు.

-- కర్మను ధ్వంసం చేసి, దాన్ని విలీనం చేసే శక్తి జ్ఞానానికి ఉంది.
జ్ఞానం దైవత్వం కాబట్టి అది మిమ్మల్ని కర్మ నుండి ముక్తులను చేస్తుంది.

శ్రీ మీరు జ్ఞానంలో జీవిస్తూ ఉండగలిగితే,
మీ ప్రవృత్తి గురించి ఎరుక ఏర్పరచుకుంటే,
ఆ ప్రవృత్తి నుండి బయటపడడానికి జ్ఞానం సహాయకారి అవుతుంది,
అది పూర్తిగా జ్ఞానంతో జీవించినట్లవుతుంది.

✣☆✣

# దైనందిన జీవితాన్ని సాధనగా మార్చుకోవడానికి సత్యసాయి ప్రబోధించిన బంగారు సూత్రాలు

24.4.13 న సత్యసాయి వర్థంతి సందర్భంగా
"సాక్షి"దినపత్రికలో వెలువడిన శ్రీ డి.వి.ఆర్. భాస్కర్‌గారి వ్యాసం నుండి

## ఆయన పిలుపే బంగారం

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ప్రతివారినీ ఎంతో ప్రేమతో, ఆదరంతో, ఆప్యాయంగా 'బంగారూ' అని పిలిచేవారు.

ఆయన పిలుపులోని ఆ బంగారం కోసం భక్తులంతా పరితపించేవారు. ఆయన పిలుపు పిన్నలకే కాదు, పండు ముదుసలి వారిని కూడా చేరేది.

❁ ఆయన జీవితకాలంలో ఏ ఒక్కరినీ కసురుకున్నట్లు, తిట్టినట్లు, అదిలించినట్లు భక్తులు చూడలేదు.

ఒకవేళ అలా ఏమైనా ఉన్నా అది కేవలం క్షణకాలం మాత్రమే. మరు నిమిషంలోనే తన పలుకులో బంగారాన్ని, మాటలో అమృతాన్నీ చిందించేవారు.

## మంచి కర్మల ద్వారానే ముక్తి

ముక్తి కోసం మానవుడు అడవులకు, ఆలయాలకు, యాత్రలకు వెళ్ల నవసరం లేదు. ముక్తి పొందటానికి కులగోత్రాలతోనూ, ఏకాంత దీక్షతోనూ, వనవాసంతోనూ ప్రమేయం లేదు.

❁ మానవునికి కర్మ ద్వారానే ముక్తి లభిస్తుంది.





## ఆత్మజ్ఞానం అమ్మ వంటిది

జ్ఞానం నుంచే సమస్తమూ ఆవిర్భవించింది కాబట్టి జ్ఞానం తల్లి వంటిది.

❁ ఆధునిక విద్యల చేత మనసుకు నచ్చని మార్గాన్ని అనుసరించే కంటే మనసుకు హితమైన మార్గాన్ని అనుసరించి అసలైన జ్ఞానాన్ని అందుకోవటమే మేలైన పద్ధతి.

## విగ్రహం కాదు, నిగ్రహం ముఖ్యం

సకల సద్గుణవంతుడయిన శ్రీ రాముడు 34 విద్యలను అభ్యసిస్తే, పులస్త్యబ్రహ్మ వంశంలో జన్మించిన రావణుడు 64 విద్యలు ఔపోశన పట్టాడు. అయితే మాత్రం ప్రయోజన మేముంది?

❁ ఇంద్రియ నిగ్రహం లేకపోవడం మూలంగా రావణుడు ప్రతినాయకుడు (విలన్) అయ్యాడు.

ఇంద్రియ నిగ్రహం కలిగి, అందరినీ ప్రేమించిన రాముడు దేవుడయ్యాడు.

## స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించటం కాదు

స్వ+ ఇచ్ఛ = స్వేచ్ఛ.

స్వ అంటే ఆత్మ,

ఇచ్ఛ అంటే నచ్చిన దానిని అనుసరించటం.

❁ అంటే శరీరాన్ని అదుపులో ఉంచుకుని మనసు నుంచి ఆవిర్భవించే ప్రతి విషయాన్ని విచక్షణా జ్ఞానంతో అనుసరించటమే స్వేచ్ఛ.

## మంచిని హత్తుకోవాలి, చెడును విదిలించాలి

మనలో కావలసినంత చెడును ఉంచుకుని పరులను చెడ్డవారని దూషించడం మహాపాపం. ఈనాటి ప్రజలంతా ఇదే స్థితిలో ఉన్నారు.

మొట్టమొదట మనలో ఉన్న చెడును తీసిపారేసి మంచివారితో స్నేహం చేసినప్పుడు అంతా మంచే జరుగుతుంది.

❀ తుప్పు పట్టిన ఇనుమును అయస్కాంతం ఆకర్షించనట్లే
మనసులో మాలిన్యం ఉన్న వాడు దేని పట్లా ఆసక్తి చూపలేడు.

## అచంచలమైన విశ్వాసం అన్నింటికన్నా మిన్న

❀ ప్రతి భక్తుడు తాను నమ్మిన దైవం యెడల దృఢ విశ్వాసం, నమ్మకం కలిగి ఉండాలి. నిర్మలత్వం ఈ రెండింటికీ తోడుగా ఉండాలి.

అవి లేకుండా పైపై మెరుగుల కోసం ఎన్ని చేసినా నిష్ఫలమే.

## సాధకులకు ఆకలిదప్పులు ఉండకూడదు

భగవంతుని చేరాలన్నా, జ్ఞానసంపదను పొందాలన్నా సాధకునికి నిద్రాహారాలపై ఆసక్తి ఉండకూడదు.

❀ కాబట్టి సాధకుడనేవాడు తాను చేరుకోవలసిన దానిపైన తప్ప ఇతరత్రా మరి దేనిపైనా దృష్టి పెట్టకూడదు.

## మెట్టు దిగినంత మాత్రానా లొంగినట్టు కాదు

మానవుడి స్థాయికి దిగివచ్చిన మాధవుని తక్కువగా అంచనా వేయడం అజ్ఞానుల లక్షణం, ఇది వంగటమే కాని, లొంగటం కాదని గుర్తించాలి.

మట్టిలో ఆడుకుంటున్న పసిపిల్లవాడిని తల్లిదండ్రులు, ఇతర పెద్దలు



మేము పెద్దలం కదా అని అహంకారంతో 'నీవు ఎత్తుకు ఎగిరితే నేను నిన్ను అందుకుంటాను' అంటే ఆ బిడ్డ ఎగరగలదా?

❀ బిడ్డపై నిజమైన ప్రేమ ఉంటే వారే వంగి బిడ్డను ఎత్తుకుని, గుండెలకు హత్తుకుంటారు. అంతమాత్రాన ఆ బిడ్డకు లొంగిపోయినట్లు కాదు కదా!

## మాధవుడే కాదు మానవుడూ ముఖ్యమే

మన ఆరాధ్య దైవాలకు మనకన్నా గొప్పవారైన అనేకమంది సేవకులు ఉంటారు. ఆయనకు మనం చేసే సేవ ఏపాటిది?

❀ ఏ సేవలూ ఎరుగని దరిద్ర నారాయణునికి కొద్దిపాటి సేవ చేయండి చాలు. అదే మీరు మీ దైవానికి నివేదించే పరమాన్నంతో సమానం.

## పొట్ట మాడ్చుకోవడం ఉపవాసమనిపించుకోదు

కొందరు కొన్ని పర్వదినాలలో ఉపవాసం ఉంటారు. ఆ సందర్భంలో అన్నపానాలు మాని చిరుతిండ్లు అధికంగా తింటూ ఉంటారు. ఇది ఉపవాసం కాదు. భగవంతునికి సమీప నివాసమే ఉపవాసం.

❀ భగవంతుని నామసంకీర్తనంతో అఖండ భజనలతో హృదయాకాశాన్ని ప్రకాశింప చేయాలి. అప్పుడే అంతులేని ఆత్మానందం కలుగుతుంది.

అది మాని, కడుపు మాడ్చుకోవడం ఉపవాసం కానేకాదు.

## హెల్ప్ ఎవర్ - హర్ట్ నెవర్

ఇతరులు ఏవిధంగా గౌరవిస్తే నీకు ఆనందమో, నీవు వారిని ఆవిధంగా గౌరవించు. ఇతరులు ఏది చేస్తే తప్పని భావిస్తావో, అది నీవు చేయకు.

❀ హెల్ప్ ఎవర్ - హర్ట్ నెవర్. ఈ రెండూ చూసుకుంటే చాలు.

# ధనాన్ని బుర్రలో కాదు జేబులో ఉంచుకోండి

ఈషా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ జగ్గీ వాసుదేవ్ బోధనలతో
28.4.13 న "సాక్షి" దినపత్రిక ఫన్ డే సంచికలో వెలువడిన వ్యాసం నుండి

స్వర్గం ఎందుక్కావాలి?

నేను ఇలా చెబితే, మీకు ఆశ్చర్యంగా ఉండవచ్చు. ఎవరూ డబ్బును కోరుకోరు. వారు కోరుకునే మంచి జీవితానికి డబ్బు ఒక మార్గమైపోయిందంతే!

డబ్బు చాలా చిన్న విషయం.
మనం దానికి అనవసర ప్రాధాన్యతనిస్తున్నాం.

☆ అది చెడ్డదా? మంచిదా? రెండూ కాదు.
డబ్బు మనం ఏర్పరచుకున్న ఒక వ్యవస్థ.
ఈ డబ్బే లేకపోతే మనం వస్తు మార్పిడి విధానం అవలంబించే వాళ్లం.

అందరూ ఆహ్లాదకరమైన జీవితం కావాలనే కోరుకుంటారు.
ఈ ఆహ్లాదం వివిధ మార్గాలుగా ఉంటుంది.

☆ మీ శరీరం ఆహ్లాదంగా ఉంటే దాన్ని "సుఖం" అంటారు.
మనసు ఆహ్లాదంగా ఉంటే "శాంతం" అంటారు.
ఈ ఆహ్లాదం ఇంకా ఎక్కువైతే "సంతోషం".
భావావేశాలు ఆహ్లాదంగా ఉంటే "ప్రేమ".
అవి మరింత ఆహ్లాదంగా ఉంటే "దయ" అంటారు.



-- మన అంతర్గత శక్తులు ఆహ్లాదంగా ఉంటే దాన్ని "ఆనందం" అంటాం.
అవి మరింత ఆహ్లాదంగా ఉంటే "మహదానందం" అంటాం.

-- మీ బాహ్య పరిస్థితులు బాగుంటే దాన్ని "సక్సెస్" అంటాం.

మీకు కావలసినవి ఇవే కదా?

'కాదు, కాదు నాకు స్వర్గం కావా'లంటారేమో!

అసలు మీకు స్వర్గం ఎందుకు?

ఎందుకంటే, అదో ఆహ్లాదకరమైన ప్రదేశమన్నారు కాబట్టే.

అంటే మళ్లీ మీకు కావలసింది ఆహ్లాదమే.

ప్రస్తుతం మీరు ఈ ప్రపంచంలో డబ్బుంటే ఆహ్లాదాన్ని కొనుక్కోవచ్చు అనుకుంటున్నారు.

కానీ డబ్బు బాహ్యమైన ఆహ్లాదాన్నే ఇవ్వగలదు.

☆ మీ దగ్గర చాలా డబ్బుంటే ఫైవ్‌స్టార్ హోటల్లో ఉండొచ్చు.
కానీ మీ శరీరం, మనసు, శక్తి, భావావేశాలు ఆహ్లాదంగా లేకపోతే మీరు ఆ ఆనందాన్ని అనుభవించగలరా?

-- అదే ఇవన్నీ ఆహ్లాదంగా ఉంటే,
మీరు చెట్ల క్రింద ఉన్నా ఆనందంగానే ఉండగలరు.

మరి అలా అయితే డబ్బు అవసరం లేదా?

అలా కాదు. మీకు ఏది ముఖ్యమో మీరే నిర్ణయించుకోవాలి.

మీకు ఈ నాలుగు ఆహ్లాదంగా ఉండి, ఇంకా డబ్బు కూడా ఉంటే, అప్పుడు బాహ్యంలో కూడా ఆహ్లాదంగా ఉండవచ్చు.



అందువల్ల డబ్బుతో ఏమీ చెడు లేదు, అదొక మార్గం.

☆ ఈ డబ్బు మీ జేబులో కాకుండా మీ బుర్రలోకి వెళితేనే ఇబ్బందంతా!

కొంతకాలం క్రిందట నా దగ్గరకు ఒక మనిషిని తీసుకొచ్చారు. ఆయన అన్ని విధాలుగా ఎంతో నష్టపోయి, ఆత్మహత్య చేసుకుందామనుకున్నాడు.

ఎందుకంటే, అయిదేళ్ల క్రితం ఆయన ఆస్తి 3000 కోట్లు.
స్టాక్ మార్కెట్‌లో చెయ్యి పెట్టాడు. పరిస్థితులు అనుకూలించలేదు.

నా దగ్గరకు వచ్చినప్పుడు ఆయన ఆస్తి 250 కోట్లు.
ఆయన ఆస్తి 250 కోట్లే కాబట్టి ఆత్మహత్య చేసుకుందామనుకున్నాడు.

అంత సొమ్ము ఎవరికైనా ఇచ్చి, "మీకు 250 కోట్లు కావాలా? స్వర్గం కావాలా?" అని అడిగితే వారు డబ్బే కావాలంటారు.

కానీ ఈ మనిషి అంతా నష్టపోయాననుకుంటున్నాడు.

☆ అంటే మీరు డబ్బు జేబులోనే ఉంచుకుంటే బాగానే ఉంటుంది.
కాని అది మీ బుర్రలోకి వెళితే పరిస్థితి ఘోరమౌతుంది.

ఎందుకంటే, అది ఉండవలసిన చోటు బుర్ర కాదు.
డబ్బు ఉండవలసింది జేబులో.

అది జేబులో ఉంటే ప్రపంచంలో అనేక అద్భుతాలు చేయవచ్చు!

☆✡☆



# పిల్లల బాల్యాన్ని నాశనం చేయకండి!

14.4.13 న "సాక్షి" దినపత్రిక ఫన్ డే సంచికలో వెలువడిన
శ్రీ జగ్గీ వాసుదేవ్ గారి వ్యాసం

ఒకానొక కాలంలో ఒక కాశ్మీరీ శైవయోగి ఉండేవాడు. ఏడు రకాల్లో ఒకటైన ఈ శైవధర్మం ఎక్కువగా కాశ్మీర్‌కే పరిమితమైనందున దాన్ని కాశ్మీరీ శైవం అని పిలుస్తారు. ఒక రోజు ఆ శివయోగి కొద్దిగా పిగిలిన గూడులోంచి బయటకు రావడానికి తన్నుకులాడుతున్న సీతాకోకచిలుకని చూశాడు.

గూడు కర్పరం గట్టిగా ఉంది. సామాన్యంగా అవి బయటకు రావడానికి రెండు రోజులలా కొట్టుకొంటూనే ఉంటాయి. అయినా రాలేకపోతే లోపలే చని పోతాయి. అందువల్ల ఆ యోగికి జాలి కలిగింది.

తన గోటితో ఆ గూడును కొద్దిగా తెరిచి, అది రాగలిగేట్టు చేశాడు.
తీరా అది బయటకు వచ్చాక ఎగరలేకపోయింది.

✡ బయటపడేందుకు పడాల్సిన శ్రమలోంచే దాని రెక్కలకు ఎగిరే సామర్థ్యం లభిస్తుంది.

ఎగరలేని సీతాకోకచిలుక వల్ల ప్రయోజనమేముంది?

శ్రీ చాలామంది తల్లిదండ్రులు ప్రేమ పేరుతో పిల్లల్ని ఎగరలేని సీతాకోక చిలుకల్ని చేస్తున్నారు.

మరి మనం పిల్లల్ని గారాబం చేస్తున్నామో లేదో ఎలా తెలుస్తుంది?

తమ కోరికలను వారి ద్వారా సార్థకం చేసుకోవడానికి తల్లిదండ్రులు

పిల్లల్ని అనేక కష్టాలపాలు చేస్తారు. మరికొందరు బాగా ప్రేమిస్తున్నామనుకుని అతి గారాబం చేసి ఎందుకూ పనికిరానివారిగా మార్చుతారు.

✡ అయితే, ఏది చేయాలో, ఏది చేయకూడదో కచ్చితంగా గీత గీసినట్టుగా చెప్పలేం.

-- పిల్లలను బట్టి ఎంత ప్రేమ, ఎంత శ్రద్ధ, ఎంత కాఠిన్యం అవసరమో తేల్చుకోవాలి. కావలసింది కొంత విచక్షణ.

నేను కొబ్బరితోటలో ఉండగా, 'ఒక్కో చెట్టుకూ ఎన్ని నీళ్ల పోయాలి' అని అడిగితే, 'కనీసం 50 లీటర్లన్నా కావాలి' అంటాను. ఇంటికెళ్లి అన్ని నీళ్ల గులాబీ మొక్కకు పోస్తే అది చచ్చిపోతుంది.

✡ అందుకే మీ ఇంట్లో ఉన్న మొక్క ఎటువంటిదో మీరే చూసుకోవాలి.
అందరికీ వర్తించే నియమాలంటూ ఏమీలేవు.

✡ ఇది తెలుసుకోకుండా పాఠశాలల్లో, ఇళ్లల్లో పాటించే నియమాలు పిల్లల్ని అనేక రకాలుగా బాధిస్తున్నాయి.

శ్రీ స్కూలు జీవితం పిల్లల బాల్యాన్ని దాదాపుగా నాశనం చేస్తోంది.
ఇప్పుడు వారు బాల్యాన్ని కోల్పోతే పెద్దయ్యాక పిల్లల్లా ప్రవర్తిస్తారు.

ఎంతమంది పెద్దవారు మనకు కుర్రవాళ్లలా కనిపిస్తారో గమనించారా?
పాశ్చాత్య దేశాల్లో ఇది మనం బాగా గమనించవచ్చు.

✡ పిల్లల్ని పిల్లలుగానే పెరగనివ్వడం చాలా ముఖ్యం.
ఎందుకంటే పెద్దయ్యాక వారిని మళ్లీ ఎలాగూ పిల్లల్ని చేయలేం.

పిల్లలు పిల్లలుగా ప్రవర్తిస్తే అద్భుతంగా ఉంటుంది.
పెద్దయ్యాక వారు పిల్లల్లా ప్రవర్తిస్తే అది మరుగుజ్జు జీవితం అవుతుంది!



పిల్లల్ని బాగా పెంచాలనుకునే తల్లిదండ్రులు ఒక చిన్న ప్రయోగం చేసుకోవాలి. తమ జీవితంలో ఏది సజావుగా ఉందో, ఏది లేదో ఒకసారి గమనించుకోవాలి - ప్రపంచం గురించి కాదు, తమ గురించి.

వచ్చే మూడు నెలల్లో ఏమైనా మార్చుకోగలరేమో చూడాలి.

✡ సరిగా లేని ప్రవర్తన, మాట, అలవాట్లు మూడు నెలల్లో మార్చుకోగలిగే వాళ్లు పిల్లల్ని కూడా వివేకంగా పెంచగలరు.
లేకపోతే ఎవరో పనికిరానివాళ్ల సలహా ప్రకారం నడుచుకోవలసి వస్తుంది.

పిల్లవానికి ఏది సరిపోతుందో, ఏది సరిపడదో గమనించాలి.
ఒకరికి అవసరమైనది ఇంకొకరికి పనికిరాదు.
ఎందుకంటే ప్రతి పిల్లవాడూ ప్రత్యేకంగా జన్మిస్తాడు.

శ్రీ పిల్లలు రకరకాల సామర్థ్యాలతో పుడతారు.
అందరినీ ఒకే స్థాయికి చేర్చలేం.

-- మీరు వెనుక నుంచి నెడుతుంటే,
ఒకదాన్లో సాధించినా మరెన్నో రకాలుగా వారు వెనుకపడవచ్చు.

వేరే పిల్లల్లా మీ వాళ్లు మార్కులు తెచ్చుకోవడం లేదని ముందుకు తోస్తే లాభం లేదు. అందరూ ఒకే రకంగా పుట్టలేదు. అది అర్థం చేసుకోవాలి.

98 మార్కులు తెచ్చుకున్నా మిగిలిన 2 మార్కుల గురించి మీరు అడిగేవారైతే, పిల్లలు సహజంగానే విసిగిపోతారు. మిమ్మల్ని మెప్పించలేమనే అనుకుంటారు. నిరుత్సాహంతో ఇంకా వెనుకబడే అవకాశమూ ఉంది.

అందుకే అది చదువైనా, మరేదైనా వారి మంచికోసమేగానీ, మీకోసం కాదనే విశ్వాసాన్ని పిల్లలకు కలిగించడం చాలా ముఖ్యం.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రమాద ఘంటిక "సైప్రస్ సంక్షోభం"

ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జన సామాన్యంలో బాగా చర్చనీయాంశంగా మారిన విషయం ఏమిటంటే, బంగారం ధరలు ఒకేసారి భారీగా పడిపోవడం.

ఈ స్వర్ణం ధరలు నాలుగు రోజుల వ్యవధిలో 20 శాతం వరకూ పడిపోవడానికి, స్వర్ణయుగము మానపత్రిక విశేషంగా తెలియజేసిన ప్రపంచ ఆర్థిక విప్లవానికి చాలా దగ్గర సంబంధం ఉంది.

వ్యక్తిగత ప్రయోజనాలకు, స్వార్థానికి ప్రాముఖ్యత ఇచ్చే ఈనాటి ఆర్థిక వ్యవస్థ సమూలంగా మారిపోయి, సామూహిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే బృహత్పరివార (ఉమ్మడి కుటుంబ) ఆర్థిక విధానాలు త్వరలో ప్రాచుర్యంలోకి వస్తాయని, 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభంతో దీనికి నాంది ప్రస్తావన జరిగింది అనే విషయాన్ని పత్రిక చాలా సార్లు పేర్కొన్న విషయం పాఠకులకు తెలిసిందే.

ఈ 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభమే ఈనాటి బంగారం ధరలో భారీ హెచ్చుతగ్గులకు కారణం అవుతోంది.

గత 50 సంవత్సరాలలో అంతర్జాతీయంగా బంగారం ధరలు భారీగా పెరగటానికి 1973, 2000, 2008 సంవత్సరాలు చాలా కీలక పాత్ర పోషించాయి.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం అప్పటి వరకూ ప్రపంచాన్ని శాసించిన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి యూరప్ దేశాలు ఆర్థికంగా నష్టపోవడంతో, యూరప్ దేశాలకు ఋణాలు ఇచ్చిన అమెరికా అగ్రరాజ్యంగా అవతరించింది.



రెండవ ప్రపంచ యుద్ధకాలంలో అమెరికా, యూరప్ దేశాలకు ఆయుధ సామాగ్రిని, ఇతర వస్తు సామాగ్రిని ఎగుమతి చేసి, వాటికి బదులుగా చాలా భారీ స్థాయిలో యూరప్ దేశాల నుండి బంగారాన్ని సంపాదించింది.

ఈ విధంగా 16 వ శతాబ్దం నుండి యూరప్ దేశాలు భారత దేశం, ఇతర ఆసియా, ఆఫ్రికా దేశాల నుండి దోపిడీ చేసిన బంగారంలో అధిక భాగం అమెరికాకు చేరుకుంది.

ప్రస్తుతం అమెరికా కేంద్ర బ్యాంకు వద్ద 8000 టన్నుల బంగారం ఉంటే,
సుమారు 3600 టన్నులతో జర్మనీ రెండవ స్థానంలోను,
2400 టన్నులతో ఇటలీ మూడవ స్థానంలోను,
500 టన్నులతో మన రిజర్వ్ బ్యాంక్ 8 వ స్థానంలోను ఉంది.

మన రిజర్వ్ బ్యాంక్ దగ్గర బంగారం కేవలం 500 టన్నులు మాత్రమే ఉన్నప్పటికీ, గత 13 సంవత్సరాలలో మన దేశం దిగుమతి చేసుకున్న బంగారం 10,000 టన్నులు పైగానే ఉంటుంది.

అధికారిక అంచనా ప్రకారం మన దేశంలో ప్రజల వద్ద ఉన్న బంగారం నిల్వలు 18,000 టన్నులు పైగానే. అనధికారికంగా ఇది ఇంకా అనేక రెట్లు ఉంటుంది అని విశ్లేషకుల అభిప్రాయం.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికాలో భారీగా బంగారం నిల్వలు ఉండడంతో, అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలకు అమెరికా కరెన్సీ అయిన డాలర్‌ని మీడియమ్‌గా పాశ్చాత్య దేశాలు ఎన్నుకున్నాయి.

ఈ విధంగా బంగారపు నిల్వల్ని ప్రామాణికంగా తీసుకుంటే, ప్రపంచంలోని అన్ని దేశాల కంటే మన దేశంలో అత్యధిక స్థాయిలో బంగారం నిల్వలు ఉన్నందున మన రూపాయి అంతర్జాతీయ కరెన్సీగా చెలామణీ అవ్వాలేమో!

శ్రీ గురువుల యొక్క భవిష్యవాణుల ప్రకారం త్వరలో అదే జరగబోతోంది.

-- ఇప్పుడు అమెరికన్ డాలర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్నట్లే, రానున్న రోజుల్లో భారతదేశపు రూపాయి ప్రపంచాన్ని శాసిస్తుంది.

1945 లో యూరప్ దేశాలు, అమెరికాకు మధ్య కుదిరిన "బ్రట్టన్ వుడ్స్" ఒప్పందం ప్రకారం ప్రతి 30 డాలర్లకు ఒక ఔన్స్ బంగారాన్ని చెల్లించే హామీతో డాలర్ అంతర్జాతీయ వ్యాపార కరెన్సీగా ఆవిర్భవించింది.

కానీ 1970 ప్రారంభంలో గల్ఫ్ దేశాలలోని సంక్షోభం కారణంగా పెట్రోలు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో, అమెరికా "బ్రట్టన్ వుడ్స్" ఒప్పందానికి 1973 లో తిలోదకాలు ఇచ్చింది. అప్పటి నుండి బంగారం ధరలు విపరీతంగా పెరగటం ప్రారంభం అయింది.

| ఔన్స్ బంగారం ధర అమెరికన్ డాలర్లలో | |
|---|---|
| 1963 | 35.09 |
| 1968 | 41.10 |
| 1973 | 120.12 |
| 1978 | 217.10 |
| 1983 | 416.00 |
| 1988 | 456.95 |
| 1993 | 390.70 |
| 1998 | 300.95 |
| 2003 | 415.45 |
| 2008 | 925.40 |
| 2011 | 1920.00 |

ఈ విధంగా 1968 లో 41 డాలర్ల వద్ద ఉన్న బంగారం ధర 1973 నాటికి మూడు రెట్లు పెరిగి 120 డాలర్లకు చేరుకుంది.

ఆ తరువాత 15 సంవత్సరాలలో ఇంకొక 4 రెట్లు పెరిగి 1988 నాటికి 457 డాలర్లకు చేరుకుంది.

కానీ ఆ తరువాత సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అవడం, ఆగ్నేయాసియా సంక్షోభం మొదలైన కారణాలతో 1998 నాటికి 300 డాలర్లకు చేరుకుంది.

2000 సంవత్సరం తరవాత మన దేశం బంగారం దిగుమతుల మీద ఉన్న ఆంక్షల్ని ఎత్తివేయడంతో ఆ తరువాత బంగారం ధరలు మూడు రెట్లు పెరిగి, 2008 నాటికి 925 డాలర్లకు చేరుకుంది.



2008 లో అమెరికా కేంద్రంగా ఏర్పడిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడంతో, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే మదుపరులు బంగారం మీద పెట్టుబడి పెడుతూ ఉండడంతో 2010 నాటికి బంగారం ధర 1250 డాలర్లకు చేరుకుంది.

కానీ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐ.ఎమ్.ఎఫ్.) తన దగ్గర ఉన్న బంగారపు నిల్వల్లో 450 టన్నులు అమ్మడానికి నిర్ణయించుకోవడంతో తిరిగి బంగారం ధర తగ్గుముఖం పట్టి 1150 డాలర్లకు చేరుకుంది.

విశ్లేషకుల అంచనాల ప్రకారం ఇంకొక రెండు మూడు నెలల్లో బంగారం ధర 1050 డాలర్లకు చేరుకుని ఉండేదే! కానీ సరిగ్గా అదే సమయంలో ఇంకొక కీలకమైన పరిణామం చోటు చేసుకుంది.

దిగుమతుల మీద ఉన్న ఆంక్షల్ని ఎత్తివేయడం ద్వారా 2000 సంవత్సరం తరవాత బంగారం ధర పెరగటానికి కారణం అయిన మన దేశమే, మళ్ళీ ఆ కీలకమైన పరిణామానికి కారణం అయింది.

డాలర్ అంతర్జాతీయ కరెన్సీగా చెలామణీ అవుతూవుండడంతో, ప్రపంచ దేశాలు తమ విదేశీ మారక ద్రవ్యం నిల్వల్లో ఎక్కువ భాగం అమెరికన్ డాలర్ల రూపంలో ఉంచుకునేవి.

కానీ 2008 ఆర్థిక సంక్షోభం తరవాత అమెరికన్ డాలర్ మీద విశ్వాసం సడలడంతో కొంత విదేశీ మారక ద్రవ్యాన్ని బంగారం రూపంలో నిల్వవుంచుకుంటే శ్రేయస్కరం అనే ఉద్దేశ్యంతో మన రిజర్వ్ బ్యాంక్ 2010 లో ఐఎమ్ఎఫ్ దగ్గర నుండి 250 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది.

మిగతా దేశాల కేంద్ర బ్యాంకులు కూడా ఇదే మార్గాన్ని అనుసరిస్తాయనే అంచనాతో 2011 నాటికి బంగారం ధర 1920 డాలర్లకు చేరుకుంది.

ప్రస్తుతం బంగారం ఆభరణాల తయారీ కంటే పెట్టుబడి సాధనంగానే ఎక్కువగా వినియోగింపబడుతోంది.

2006 ఏప్రిల్ నెలలో 10 గ్రాముల బంగారం ధర మన దేశంలో రూ. 9,300 ఉంటే, 2012 సెప్టెంబరు నాటికి రూ. 32,000 లకు చేరుకుంది.

అంటే, మన దేశంలో బంగారం మీద పెట్టుబడి పెట్టిన ప్రతీ వారికి పై ఆరున్నర సంవత్సరాలలో నెలకీ నూటికీ రూ. 3.20 బారు వడ్డీ లభించింది.

బ్యాంకుల్లో డబ్బు దాచుకుంటే కేవలం నెలకు 75 పైసలు మాత్రమే వడ్డీ లభిస్తూవుంటే, బంగారం మీద దాని కంటే 4 రెట్లు అధిక ప్రతిఫలం వస్తూవుంటే, సహజంగా బంగారాన్ని కొనడానికే ఎక్కువ మక్కువ చూపిస్తారుకదా!

కానీ సాధారణంగా పెట్టుబడిదారుడు, ముఖ్యంగా అంతర్జాతీయ మదుపరులు ఈ దీర్ఘకాలిక ప్రతిఫలాన్నే కాకుండా ఒక సంవత్సర కాలంలో ఎంత శాతం లాభం వచ్చిందో కూడా చూసుకుంటూవుంటాడు.

2011 లో 1920 డాలర్లకు చేరుకున్న బంగారం ధర 2012 లో 1700 డాలర్ల స్థాయిలో నిలిచింది. ఈ విధంగా 2012 లో బంగారం మీద పెట్టుబడులు పెట్టిన వారికి సరాసరి 10 శాతం వరకూ నష్టం వచ్చింది. దీనితో అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం మీద పెట్టే పెట్టుబడులు తగ్గాయి.

దీనితో 2013 ప్రారంభం నుండి బంగారం ధర తగ్గటం మొదలయింది.

ఇటువంటి పరిస్థితుల్లో యూరప్ దేశం అయిన సైప్రస్‌లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని నివారించే చర్యల్లో భాగంగా సైప్రస్ కేంద్ర బ్యాంక్ 400 మిలియన్ల డాలర్ల విలువైన బంగారాన్ని అమ్మబోతోంది అనే వార్తలు రావడంతో ఒక్కసారిగా బంగారం ధరలు ఏప్రిల్ 11 నుండి అంతర్జాతీయ మార్కెట్‌లో కుప్పకూలడం మొదలయింది.



మన దేశం గత సంవత్సరం 60 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. బిలియన్ అంటే 1000 మిలియన్లు.

60 బిలియన్లు అంటే 60,000 మిలియన్లు.

సైప్రస్ అమ్మబోయే బంగారం విలువ కేవలం 400 మిలియన్లు.

అంటే సైప్రస్ కేంద్ర బ్యాంక్ అమ్మబోయే బంగారం విలువ ఎంత అంటే, మనం దిగుమతి చేసుకునే బంగారంలో ఒక శాతం కూడా కాదు.

మరి కేవలం ఇంత స్వల్పమైన విషయానికి బంగారం ధర అంత ఎక్కువగా ఎందుకు పడిపోయింది అంటే, ఇప్పటికే బంగారానికి ఉన్న డిమాండ్ కంటే సరఫరా ఎక్కువగా ఉంది.

| | 2007 | 2012 |
|---|---|---|
| డిమాండ్ | | |
| ఆభరణాలు | 2,423 | 1,908 |
| పారిశ్రామిక అవసరాలు | 476 | 428 |
| ఇటిఎఫ్‌లు, కడ్డీలు, నాణేలు | 688 | 1,535 |
| కేంద్ర బ్యాంకుల కొనుగోళ్ళు | 0 | 535 |
| మొత్తము | 3,587 | 4,406 |
| సరఫరా | | |
| గనుల ద్వారా సరఫరా | 2,031 | 2,828 |
| రీసైక్లింగ్ | 956 | 1,626 |
| కేంద్ర బ్యాంకుల అమ్మకాలు | 484 | 0 |
| మొత్తము | 3,471 | 4,454 |

2007 లో సరఫరా (3,471 టన్నులు) కంటే డిమాండ్ (3,587 టన్నులు) 116 టన్నులు ఎక్కువగా ఉంది. అందుచేత బంగారం ధర పెరిగింది.

కానీ 2012లో డిమాండ్ కంటే సరఫరా 48 టన్నులు అధికంగా ఉంది. అందుచేత 2012 లో అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి.

2012 లో కేంద్ర బ్యాంకుల అమ్మకాలు ఏమీ లేవు. కానీ కొనుగోళ్ళు 535 టన్నులు ఉన్నాయి.

కానీ ప్రస్తుతం సైప్రస్ మాత్రమే కాకుండా, బంగారం నిల్వల్ని అధికంగా కలిగివున్న ఇటలీ, గ్రీస్‌లకు చెందిన కేంద్ర బ్యాంకులు కూడా బంగారాన్ని అమ్మే అవకాశం ఎక్కువగా ఉంది అనే అంచనాతో ఏప్రిల్ 11 తరవాత బంగారం ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి.

ఇంతకీ ఈ బంగారం ధరలు పతనానికి కారణం అయిన సైప్రస్ సంక్షోభానికి అసలు మూలం ఏమిటంటే, 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభమే.

2008 ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి ప్రపంచ దేశాలు లక్షల కోట్ల ఋణాలు చేసి, తమ స్థూల జాతీయోత్పత్తిని పెంచడానికి ప్రయత్నించాయి.

ఈ విధంగా తాహతుకు మించి అప్పులు చేసిన గ్రీస్, ఇటలీ, పోర్చుగల్, స్పెయిన్, ఐర్లాండ్ వంటి అనేక యురోపియన్ దేశాలు ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కుపోయి ఉన్నాయి.

ఒకప్పుడు అప్పులు చేసి మరీ వినియోగాన్ని ప్రోత్సహించిన ప్రభుత్వాలు, ఇప్పుడు తాము చేసిన పొరపాట్లకు ఫలితాలను ప్రజల మీద రుద్దుతున్నాయి.

కొన్ని దేశాలలో ప్రజలు ఉపాధి అవకాశాలను కోల్పోతూవుంటే, సైప్రస్‌లో అయితే ప్రజలు దాచుకున్న బ్యాంకు డిపాజిట్లను కత్తిరించేశారు.



ఎక్కడ ఎక్కడ బాధలు ఉంటే, అక్కడ అక్కడ నిర్మాణాత్మక ప్రక్రియ కూడా కొనసాగుతూవుంటుంది అని మాస్టరుగారు చెబుతూవుంటారు.

ఈనాటి ఆర్థిక సంక్షోభం తాత్కాలికంగా మనల్ని బాధించినప్పటికీ, చివరకు అది మనల్ని స్వర్ణయుగంలోకి తీసుకొని వెళ్లడానికి దోహదం చేస్తుందని ఆశిస్తూ, సైప్రస్‌లో ఏర్పడిన సంక్షోభాన్ని అర్థం చేసుకోవడానికి 27.3.13 న సాక్షి పత్రికలో వెలువడిన శ్రీ పిళ్ళా వేంకటేశ్వరరావుగారి వ్యాసాన్ని ఒకసారి పరిశీలిద్దాం.

**(ప్రారంభం ........)**

బ్యాంకు దోపిడీల చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. దేశంలోని బ్యాంకులన్నిటికీ ఒకేసారి కన్నం వేసే ఘరానా దొంగల కాలం వచ్చింది.

ఈ క్రొత్త ఒరవడికి నాంది పలికింది పదిహేడు దేశాల యూరోజోన్ అధినాయక 'త్రయం' కావడం విశేషం.

సైప్రస్ బెయిలవుట్ పేరిట అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ), యూరోపియన్ కమిషన్‌ల 'త్రయం' 10 రోజులుగా రక్తి కట్టించిన ప్రహసనం సోమవారం విషాదాంతంగా ముగిసింది.

జీవిత కాలపు పొదుపులలో, పెన్షన్ నిధులలో 20 నుంచి 40 శాతం వరకు 'క్షవరం' కానున్న డిపాజిటర్లు భోరున విలపిస్తున్న దృశ్యాలు - గ్రీస్, పోర్చుగల్, స్పెయిన్, ఇటలీ, ఐర్లాండ్ వంటి 'రెండో తరగతి' యూరోజోన్ దేశాల ప్రజలకు రేపు పట్టనున్న గతిని సూచిస్తున్నాయి.

బ్యాంకు దోపిడీ థ్రిల్లర్‌లన్నిటిలాగే 'సైప్రస్ బెయిలవుట్' కూడా అనూహ్యమైన మలుపులతో, ఉత్కంఠభరితంగా సాగింది.

12 లక్షల జనాభా కూడా లేని చిన్నదేశం సైప్రస్ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 1,500 కోట్ల యూరోలు. యూరోజోన్ మొత్తం జీడీపీలో 0.2 శాతం.



అందుకే సైప్రస్ బెయిలవుట్ వ్యవహారాన్ని మొదట ఎవరూ అంతగా పట్టించుకోలేదు.

ప్రభుత్వ బడ్జెట్ కోతలు, సంక్షేమ వ్యయాల కోతలు లేకుండా సైప్రస్‌కు 1,380 కోట్ల యూరోల బెయిలవుట్ పథకాన్ని (ఈసీబీ రుణాలు) రూపొందిస్తున్నట్టు తొలుత వార్తలు వచ్చాయి.

కాకపోతే అందులో 580 కోట్ల యూరోలను సైప్రస్ స్వయంగా సమకూర్చుకోవాలని తిరకాసు పెట్టారు.

❀ దేశంలోని అన్ని బ్యాంకుల సేవింగ్స్ డిపాజిట్లకు 10 నుంచి 20 శాతం మేరకు కత్తెర వేసి ('సైప్రస్ హెయిర్ కట్') ఆ నిధిని సమకూర్చుకోవచ్చనే ఉపాయమూ చెప్పారు.

ఈ బెయిలవుట్ ప్రతిపాదన వినరావడంతోనే గుండెల్లో రాయిపడ్డ డిపాజిటర్లు, డిపాజిట్ల ఉపసంహరణకు బ్యాంకులకు పరుగులు తీశారు.

❀ మూసేసి ఉన్న బ్యాంకులను చూసి బావురుమన్నారు.

యూరో జోన్‌ను ఉక్కు పిడికిట శాసిస్తున్న జర్మన్ చాన్సలర్ ఏంజెలా మర్కెల్ పుర్రెకు పుట్టిన ఈ బుద్ధి ఏమంత తేలిగ్గా ఆచరణ రూపం ధరించలేదు.

ఇటలీ పార్లమెంటే యూరో 'త్రయం' ఆదేశాలను తలదాల్చి, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని దించి, వారి ప్రతినిధికి అధికారం అప్పజెప్పింది.

అలాంటిది విస్తీర్ణం దృష్ట్యా ప్రపంచంలో 168వ స్థానంలో, జనాభా రీత్యా 159వ స్థానంలో ఉన్న ఈ మధ్యధరా సముద్ర ద్వీప దేశం ధిక్కారాన్ని



ప్రకటించింది. పార్లమెంటు భారీ మెజారిటీతో యూరో బెయిలవుట్ బిల్లును తిరస్కరించింది.

బహిష్కార అస్త్రంతో అందరినీ గడగడలాడించే 'త్రయం' ఖంగు తినేలా తామే యూరోను బహిష్కరిస్తామని బెదిరించింది.

కథ అడ్డం తిరిగిందనే అంతా అనుకున్నారు. చిట్టెలుక లాంటి సైప్రస్ యూరో అంతానికి నాంది పలుకుతున్నదనే భయాలు సర్వత్రా వ్యాపించాయి.

❀ ఎంతటి ఘన ప్రజాస్వామ్యంలోనైనా ప్రజాభీష్టాన్ని కాలరాచే దొడ్డిదారులు ఎప్పుడూ ఉంటాయి.
అలా దొడ్డిదారిన కుదిరిందే సోమవారం నాటి బెయిలవుట్ ఒప్పందం. దానికి ప్రజలు ఎన్నుకున్న పార్లమెంటు ఆమోదం అవసరం లేదు!

-- అతి పెద్దదైన 'బ్యాంక్ ఆఫ్ సైప్రస్' పూర్తి 'స్వతంత్రం' గలిగిన కేంద్ర బ్యాంకు. దాని మెడలు వంచి పార్లమెంటు కాదన్న 'అంటకత్తెర'ను డిపాజిటర్లకు వేయించేశారు.

అతి ఉదారంగా ఒక లక్ష యూరోలకంటే తక్కువ డిపాజిట్ల నుంచి 6.75 శాతం మాత్రమే దొంగిలిస్తామని, అంతకు మించిన డిపాజిట్ల నుంచి 10 శాతం దొంగిలిస్తామని ప్రకటించారు. ఇలా సమకూరే 300 కోట్ల యూరోలకు తోడుగా ఈసీబీ 1,000 కోట్ల యూరోల రుణాలను బ్యాంకులకు అందిస్తుంది.

దివాళా తీయనున్న రెండో అతిపెద్ద బ్యాంకు 'లైకీ' గానీ, మరే సైప్రస్ బ్యాంకు గానీ అమెరికా, స్పెయిన్, గ్రీస్ బ్యాంకుల్లాగా రియల్ ఎస్టేట్ గాలి బుడగను విస్తరించడం కోసం స్థోమతలేని వారికి గృహ రుణాలను కట్టబెట్టలేదు. అయినా బ్యాంకులు దివాళా అంచులకు చేరాయి.

❀ దానికి కారణం గ్రీస్ నుంచి దిగుమతి అయిన యూరో సంక్షోభం.